మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 23 జనవరి 2024 పేజీలు 8

# రామనామ స్మరణతో ఉప్పొంగిన పాలమూరు

- జిల్లావ్యాప్తంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలు
- అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షించిన భక్తులు
- మహబూబ్‌నగర్‌లో కాషాయ జెండాలతో యువత ర్యాలీ
- భారీగా అయోధ్యకు తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీరామ చంద్రుడి జన్మస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని ఆయోధ్యలో బలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రామనామ స్మరణతో జిల్లా ఉప్పొంగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న రామాలయాలు సోమవారం ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడాయి. అన్ని దేవాలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముని పట్ల భక్తిని చాటుకున్నారు. అయోధ్యలో ప్రతిష్ఠాత్మకంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమమం నిర్వహించిన దేశవ్యాప్తంగా వీక్షించిన భక్తులు మహబూబ్‌నగర్ జిల్లా నుండి కూడా అక్కడ అక్కడ ఎర్పాటు చేసిన మినీ థీయేటర్లలో దైవ కార్యక్రమాన్ని వీక్షించి పులకరించి పోయారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, మక్తల్, గద్వాల, జడ్చర్ల, నాగర్‌కర్నూల్, కోస్గి, కోడంగల్ ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు అయోధ్యకు తరలి వెళ్ళారు. ముందుగానే వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యకు భక్తులు తరలివెళ్ళారు. మహబూబ్‌నగర్‌లో కాషాయ జెండాలతో యువకులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీకి చెందిన అగ్ర నేతలు ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సాధించి భక్తులను సమన్వయం చేశారు. గతంలో బాబ్రి మసీదు కూల్చివేత సందర్భంలో భాగస్వామ్యం పంచుకున్న కరసేవకులను బిజెపి నాయకులు సత్కరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బంధవస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బిజెపి, టిఆర్‌యస్ సహా అన్ని పార్టీలకు చెందిన నాయకులు శ్రీరామ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధతో భక్తి చాటుకున్నారు.

## అందరికీ శ్రీరాముడే ఆదర్శం...

- ప్రతి ఒక్కరూ శ్రీ రాముడి జీవనశైలిని అలవర్చుకోవాలి...
- రామరాజ్యం లో ప్రజలంతా సుభిక్షం...
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...
- బాలానగర్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు...





**బాలానగర్ మేజర్ న్యూస్ :** సమస్త ప్రజలకు శ్రీరాముడే ఆదర్శప్రాయుడని , రామ రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం అయోద్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సంధర్బంగా బాలానగర్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ అన్నా తమ్ముళ్లు, తల్లీ తండ్రి, సమాజం, పెద్దల పట్ల ఎలా వ్యవరించాలో రాముడి జీవన చరిత్ర స్పష్టంగా తెలియ జేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు శ్రీరాముడి జీవనశైలినీ అలవరుచుకోవాలని తద్వారా సమాజంలొ మంచి గుర్తింపు వస్తుందన్నారు. 14 ఏళ్లు అరణ్య వాసం చేసిన శ్రీరాముడు అధికారం కోసం ఏనాడూ పరితపించలేదని, ఎమ్మేల్యే అనిరుద్ రెడ్డి గుర్తు చేశారు అంతకుముందు బాలనగర్ మండల కేంద్రంలో శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ కే మార్ట్ మరియు దుకాణాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ , టిపిసిసి మెంబర్ దత్తాత్రేయ, వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి, భాస్కర్ నాయక్, రఫీక్, బాబు నాయక్ , అమర్ సింగ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి. ఏం. సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఏం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హోల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ప్రజావాణి ద్వారా వచ్చే పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 28 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబందించినవి భూ సమస్యలపై 12, ఆసరా పింఛన్ల 3, ఇతర సమస్యలకు సంబంధించి 13 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు . నెలలో వచ్చిన దరఖాస్తులను హెచ్ సెక్షన్ లో రసీదు ఇవ్వాలన్నారు. కౌంటర్ పెట్టి రిపోర్ట్ తీసుకోవాలన్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ 26 న జరిగే గణతంత్ర దినోత్సవానికి సంబంధించి సంబందిత అధికారులు తమ పరిదిలో ఏర్పాట్లను పూర్తి చేయాలనీ, ప్రోటోకాల్, మంచినీరు, స్నాక్స్, ఫ్లవర్ డేకరేషన్ , ఆరోగ్య, ఫైర్ , స్టాల్స్ , ఆయా శాఖల అధికారులు మొదలైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్.డి.ఓ చంద్రకళ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజపాలన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అయిదు గ్యారంటీల తో పాటు ప్రజలు ఇచ్చిన ఇతర దరఖాస్తులు సంబధిత శాఖాధికారులు, తహశీల్దార్లు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, ఆన్లైన్ ద్వారా ఉన్న తహశీల్దార్లు దిశానిర్దేశం చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునకు ఒక కాపీ పంపిస్తూ మరో కాపీని జిల్లా కలెక్టర్ కు ప్పించల్సింది గా ఆదేశించారు. అంతే కాకుండా ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు 5 గ్యారంటీ లతో పాటుగా వారికి సంబంధించిన ఇతరత్రా సమస్యల పై చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ వారు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పరిష్కరించేందుకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కేవలం 22 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లా అధికారులు, ఆన్లైన్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 23 జనవరి 2024

## తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలో జై భవానీ తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరాముని పున ప్రాణ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానిక వీరభద్రస్వామి ఆలయం నుంచి పడమటి ఆంజనేయస్వామి ఆలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీలు భక్తి గీతాలు, భజనలు ఆలపిస్తూ.. కూడళ్లలో నృత్యం చేస్తూ రాముని కీర్తించారు. ఆ తర్వాత పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీజేపీ నేత బి.కొండయ్య, బీఆర్ఎస్ నేత రాజుల ఆశిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు కర్ని గోపి, ఉపాధ్యక్షుడు బాలప్ప, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్, సెక్రటరీ రాంరెడ్డి, కార్యదర్శి క్రిష్ణ, కె.రాజు, బసంత్ సింగ్, మాజీ ప్రెసిడెంట్ లు కావలి తాయప్ప, అనిల్, సాయిలు, ఆనంపల్లి కొండన్న, తిరుపతి కిష్టప్ప, ఇతర మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామమూర్తికి ప్రాణ ప్రతిష్ట జరిగిన సందర్భంగా పుట్టపల్లి లో సీతారాములకు పంచామృతాలతో అభిషేకం



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోనీ పుట్ట పల్లి గ్రామంలో శ్రీ సీతారాములకు పంచామృతాలతో అభిషేకములు నిర్వహించారు . భజన సంకీర్తనలతో శ్రీరాముని ప్రతి మతో శోభయాత్ర చేసి, అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర మూర్తి ఆరాధన శతనామ అష్టోత్తర అర్చన పూజా కార్యక్రమం మరియు గ్రామ పురవీధులలో ఊరేగింపుగా బయలుదేరినారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## జగమంతా రామ నామ స్మరణ..



**గద్వాల మేజర్ న్యూస్:** అయోధ్య రామ్ లల్లా లోని ప్రాణప్రతిష్ట సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా రామ నామ స్మరణతో మారు మ్రోగుతుంది. ఈ సందర్భమగా జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రదర్శన ర్యాలీలు నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణా రోడ్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అయోధ్యలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భజన కార్యక్రమం అనంతరం దేవాలయ కార్యనిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి సహకరించి భజన కార్యక్రమంలో పాల్గొన్న భజన బృందం తో పాటు ప్రధాన అర్చకులు విజయేంద్ర చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి క్షేత్రంలో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు శ్రీ ఆది అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగినది భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఉదయాన్నే పవిత్ర పుణ్యక్షేత్రానికి చేరుకొని కృష్ణ నదిలో స్నానాలాచరించి. మొక్కులు తీర్చుకున్నారు కళ్యాణమునకు వచ్చిన భక్తులందరికీ పాలకమండలి వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయమే నిజం సురేంద్ర రాజు తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్య పనులను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పరిశీలించారు. పట్టణంలోని 2, 3 వ వార్డులలో పర్యటించి ముళ్ళ పొదల తొలగింపు, మురుగు కాల్వల పరిశుభ్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మక్తల్ ను చెత్త రహిత పట్టణ%శీ%గా తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారితోపాటు, అంతర్గత రహదారులపై దుమ్ము లేకుండా శుభ్రం చేయించాలన్నారు.వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్ల మధ్య పెరిగిన ముళ్ళ పొదలను తొలగించాలని సంబంధిత అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం ఆధ్వర్యంలో ఈ నెల 24 జనవరి న జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాలికల సంరక్షణ కోసం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. అనంతరం "ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేద్దాం ,స్వేచ్ఛాయుతమైన వాతావరణం మరియు పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం, ఆడపిల్లలను రక్షిద్దాం, చదివిద్దాం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం "అని కలెక్టర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, , జిల్లా సంక్షేమ అధికారి ముషాయిదా బేగం, డి.ఎం. హెచ్ ఓ శశికళ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో చికిత్స అందించేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్ దోహదం

– గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

– రూ. 23.75 కోట్ల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని 300 పడకల ఆసుపత్రి సమీపంలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స అందించేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్ నేషనల్ నేషన్ లో భాగంగా రూ.23.75 కోట్లతో గద్వాల జిల్లాకు మంజూరైన క్రిటికల్ కేర్ బ్లాక్ భవన నిర్మాణానికి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి చేసి పనులను ప్రారభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేడు అయోధ్య లో శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రామ దేవాలయం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మానవసేవే –మాధవసేవ భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా క్రిటికల్ కేర్ బ్లాక్ ను గద్వాల జిల్లా మంజూరు కావడం జరిగినదన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ, పాముకాటు వంటి సంఘటనలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు చికిత్స అందించేందుకు క్రిటికల్ కేర్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గతంలో కర్నూలు హైదరాబాదు వంటి ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేది అక్కడ వెళ్లే లోపు ప్రమాదంతో గాయపడిన వారికి దారుణమైన పరిస్థితి ఏర్పడిందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో లేకుండా ఉండాలని గద్వాలలో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో నిర్మాణం పనులు పూర్తి చేసి అన్ని రకాల సదుపాయాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కాలేజీ హాస్టల్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, శ్రీను ,నరహరి గౌడు కృష్ణ, మహేష్, గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్, సుధాకర్, రిజ్వాన్, వీరేష్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్సీఏ జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపిక కావడం అభినందనీయం –ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాలకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు టి అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయి అండర్ –23 కీ ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరుణ్ కుమార్ తండ్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మన్నని మిఠాయి తినిపించి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో అరుణ్ కుమార్ మంచి క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రంజీ ట్రోఫీకి దేశానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా ప్రోత్సహించాలన్నారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుడి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని రాంనగర్ రామాలయంలో, కాళికా మాత దేవాలయంలో అయోధ్యలో రామ విగ్రహం ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేడు అయోధ్య లో బాల శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఐదు దశాబ్దాల భారతీయుల సుందరమైన స్వప్నం నేడు సాధ్యం కాబోతోందన్నారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ప్రపంచ నలుమూలల ప్రతి దేవాలయంలో ప్రత్యేకంగా రాములూరి కళ్యాణ మహోత్సవాలు, ప్రత్యేక పూజలు, ప్రతి ఒక్క ఇంట్లో నేడు పండగ వాతావరణం నెలకొన్నదన్నారు. శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలు రైతాంగం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ శ్రీను, మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జానకి రాములు, దేవేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా కౌకుంట్ల చెన్నకేశవ స్వామి దేవాలయంలో పూజలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కౌకుంట్ల మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సీతారామచంద్రమూర్తి ఆరాధన మరియు శతనామా అష్టోత్తర అర్చన పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామి భజన మండలిచ్చే భజన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో లీడ్ స్క్రీన్ ద్వారా చెన్నకేశవ స్వామి దేవాలయం నందు ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. అదేవిదంగా సాయంత్రం మూడు గంటలకు మన గ్రామ చిన్నారులచే రామాయణం నాటక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భజన సంకీర్తనలతో శ్రీరాముని ప్రతిమ తో పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భజన మండలి సభ్యులు, రైతులు, యువకులు, గ్రామ నాయకులు అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

## కళాజాతచే టిబి వ్యాధి నివారణ పై అవగాహన



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో టిబి వ్యాధి నివారణను కళాజాతచే అవగాహన కల్పించారు జిల్లా కలెక్టర్ డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం గ్రామాలలో టీబీ వ్యాధి నివారణ ఆడపిల్లల సంరక్షణపై పాట మాట ద్వారా ప్రజలను చైతన్యపరిచారు రెండు వారాలకు మించి దగ్గు జ్వరము ఉన్న రాత్రి పూట చెమటలు పడుతున్న ఆకలి లేకున్నా బరువు తగ్గిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని క్రమం తప్పక ఆరు నెలలు మందులు వాడాలని నిశ్చ య యోజన పథకం ద్వారా 500 రూపాయలు పోషకాహారం కోసం రోహిగ్రస్తుని అకౌంట్లో వేస్తారని పాట ద్వారా తెలియజేశారు ఆడపిల్లల నిష్పత్తిని పెంచుటకు ప్రయత్నం చేయాలని ఆడపిల్లలను సంరక్షిద్దాం కాపాడుదాం బ్రతకనిద్దాం అంటూ తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం తన యొక్క ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కృష్ణకుమారి టిడిపి నివారణ పై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కళాబృందం లీడర్ ణ సభ్యులు శివలింగం శ్రీనివాసులు డప్పు నరసింహ డి కృష్ణయ్య రాజు రాధా సిస్టర్ ఆశ వర్కర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మారుమోగిన రామనామ స్మరణ
### ఘనంగా బాలరాముడి ప్రాణ ప్రతిష్ట పూజలు
### పూజ కార్యక్రమంలో పాల్గొన్న వందలాది మంది భక్తులు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలోని ఆలయంలో శ్రీరాముడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో శ్రీరాముడి ఫోటో ఫ్లెక్సీలతో అలంకరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం 12:30 గంటలకు మంగళ హారతిచే ముగించారు. ఆలయంలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. యువకులు మహిళలు చిన్నారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగమంతా రామమయం



**గండీడ్ మేజర్ న్యూస్:** అయోధ్య భవ్య రామ మందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రామాలలో శ్రీరామ నామస్మరణ చేస్తూ ఆలయాలలో పూజలు నిర్వహిస్తూ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది సోమవారం పలు గ్రామాలలో ఆలయాల్లో నిర్వహించిన పూజ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు శతాబ్దాల నుండి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం మనందరి ఆధ్వర్యంలో జరగడం అదృష్టంగా భావించాలని అన్నారు. శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది అని గ్రామాలలోని ఆలయాలను పుష్పాలతో అలంకరించి ఇండ్లపై కాషాయం జెండాలతో కనువిందు చేస్తూ గ్రామాలలో భారీగా శోభయాత్ర కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలిగి శ్రీరామచంద్రుడు చూపెట్టిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భజన భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** 550 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఒక్క రోజులో అయోధ్యలో శ్రీ దశరథ రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ శుభ సందర్భంగా నవాబ్ పేట గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో సీతారాముల వారికి ఉదయం 10 గంటల సమయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు, సీతా రామ కళ్యాణం నిర్వహించి గంగాజలంతో అభిషేకం చేశారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు భారీ స్క్రీన్ ప్లే తో అయోధ్య దేవాలయ, బాలరాముని విగ్రహ ప్రతిష్ట ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేతులమీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించే మహోన్నతమైన కార్యక్రమాన్ని భక్తులకు చూపించారు. ఈ సందర్భంగా నర్సింహా చారి సుధాకర్ చారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులందరికీ తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఉన్న ఆర్ఎస్ఎస్ కర సేవకులకు ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామల ప్రజలు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపలో పాల్గొని విజయవంతం చేశారు.

# దేవుని పొలాలకి సెటగోపం పెడుతున్న కౌలుదారులు

- నేటికీ రూ 70 లక్షలు బకాయిలు ఉన్నట్లు ఆరోపణలు?
- 2011 నుండి బకాయిలు చూపిస్తున్న దేవాలయ అధికారులు
- దేవుని పొలాలకు డబ్బులు కట్టించడంలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?
- మేము డబ్బులు కట్టాం రసీదులు ఇవ్వలేదు అంటున్న కొంతమంది కౌలుదారులు?
- దేవుని పొలాలకు కట్టాల్సిన డబ్బులలో రాజకీయ నాయకుల జోక్యం అవసరమా?
- విచారణ చేయిస్తే అసలు నిజాలు బయట పడుతాయి అంటున్న భక్తులు





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** దేవుడా దేవుడా మమ్మల్ని మన్నించు మా కోరికలను తీర్చు మా కుటుంబ సభ్యులందరూ పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని లక్షలాదిమంది భక్తులు ప్రతిరోజు దేవుని స్మరించుకుంటూ పూజలు చేస్తూ ఉంటుంటారు. దేవుని హుండీలో దేవుని దర్శించుకునే భక్తులు తమకు తోచినంత సంతోషంగా పది రూపాయలు ,వంద రూపాయలు దేవుని హుండీలో మొక్కులు తీర్చుకునే భక్తులను చూసాము కానీ దేవునికే సెటగోపం పెట్టి దేవుని సొమ్ముని దోచుకునే వారిని ఎక్కడైనా చూశారంటే అది నిజంగా దేవునికే కట్టాల్సిన దేవుని పేరు మీద ఉన్న పొలాలను కౌలుకు వేలంపాటలో పాడి దేవునికి సెటగోపం పెట్టె కౌలుదారులు నిజంగా ఉన్నారంటే అది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా లో అల్లంపూర్ లోని వెలసిన ఏకైక ఐదవ శక్తిపీఠంగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు ఈ ప్రాంతంలో వెలసి ఉన్నాయి. బాల బ్రహ్మేశ్వర స్వామి గ్రూప్ దేవస్థానం పేరుమీద దాదాపు 400 ఎకరాలు ఉన్నాయి ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ఈ భూములను ఆలయ అధికారుల సమక్షంలో వేలంపాటను కౌలుకు భూములను వేలం వేస్తుంటారు. ఈ భూముల వేలం పాటలు పాల్గొన్న కౌలుదారులు లక్షలలో కౌలుకు వేలంపాట పాడి దేవునికి కట్టాల్సిన డబ్బులను కట్టకుండా సెటగోపం పెడుతూ నిర్లక్ష్యంగా ఎగురగొట్టడం జరుగుతుంది. ఇలా ప్రతిసారి వేలం పాటలు పాల్గొన్న కౌలుదారులు కట్టకుండా ఉండడంతో 2011 సంవత్సరం నుండి ఇప్పటివరకు దాదాపు రూ 70 లక్షలకు పైగా కౌలుదారులు దేవునికి కట్టాల్సిన బకాయిలను కట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఒకవైపు దండిగా ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవుని పేరు మీద ఉన్న పొలాలను వేలం పాట పాడిన కౌలు దారులు కట్టకపోవడంతో ఒకవైపు అనుమానాలకు వ్యక్తమవుతున్నాయి అనే ఆరోపణలు వెలువడుతున్నాయి. లక్షలలో బకాయిలు పేరుకుపోయిన డబ్బులను అటు సంబంధిత శాఖ అధికారులు ఎందుకు కట్టిస్తాలేరని భక్తులు చర్చించుకుంటున్నారు. దేవునికి కట్టాల్సిన లక్షల రూపాయల బకాయిలను కొంతమంది కౌలుదారులు ఒకవైపు డబ్బులు చెల్లించామని అయినా కూడా కొంతమందికి రసీదులు ఇవ్వలేదని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి.

**– రాజకీయ నాయకుల జోక్యం అవసరమా?...** దేవుని పేరు మీద ఉన్న 400 ఎకరాలకు అధికారులు కౌలుకు వేలంపాట పాటించడంతో కొంతమంది కౌలుదారులు వేలం పాటలో పాల్గొన్న కౌలుదారులు కొంతమంది బినామీ పేర్ల మీద పొలాలపై వేలంపాట పాడించి దేవునికి డబ్బులు కట్టాల్సిన డబ్బులను కట్టకుండా దేవునికే సెటగోపం పెడుతున్నారని పొలాలను వేలంపాటలో పాల్గొన్న బినామీ వారిని కాదని కొంతమంది అడ్డగోలుగా రాజకీయ నాయకుల అండదండలతో పొలాలను పంటలు వేసుకుని లక్షలు అర్జించుకొని అడ్డగోలుగా వేలంపాటలో పాల్గొన్న వ్యక్తిని కాదని పాట పాడిన వ్యక్తికి కొద్దో గొప్పో డబ్బులు ఇచ్చి పూర్తిస్థాయిలో దేవునికి కట్టాల్సిన సొమ్ము కట్టకుండా ఎగురుగొట్టడంతో లక్షలలో బకాయిలు పేరుకుపోవడంతో నేటికీ రూ 70 లక్షలు కట్టకుండా ఎగురగొట్టడం జరిగిందని వారికి దేవాదాయ శాఖ అధికారులు అనేక పర్యాయాలు నోటీసులు అందించిన అట్టి నోటీసులకు వేలంపాట పాడిన కౌలుదారులు స్పందించకపోవడంతో కౌలు దారులకు కొంతమంది రాజకీయ నాయకుల అండ దండాలు ఉండడంతో పేరుకుపోయిన బకాయిలను కౌలుదారులు చెల్లించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి.

**– డబ్బులు చెల్లించాం రసీదులు ఇవ్వలేదంటూనా కౌలుదారులు?...** దేవుని పొలాల పైన వేలంపాట లో పాల్గొన్న కౌలుదారులు మేము డబ్బులు చెల్లించాం కానీ మాకు రసీదులు ఇవ్వలేదంటూ కొంతమంది కవులు దారులు అధికారులపై మండిపడుతున్నారు. దేవాలయ అధికారులకు మేము డబ్బులు ఇచ్చాము రసీదులు అడుగుతే తర్వాత ఇస్తామని చెప్పుకొస్తున్నారని కవులు దారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కానీ కొంతమంది వేలం పాటలు పొలాలపై గుత్తకు తీసుకున్న గుత్తేదారులు డబ్బులను చెల్లించిన వెంటనే సంబంధిత అధికారుల నుండి రసీదులు తీసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. కానీ రసీదులు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని కొంతమంది రైతులు ప్రశ్నించుకుంటున్నారు.

# ఏసీబీకి చిక్కిన జడ్చర్ల ఎక్సైజ్ సీఐ

- రూ.65వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా బుక్
- సీఐ బాలోజీ పై వెల్లు వెత్తుతున్న అవినీతి ఆరోపణలు





బాధితుడు రేకుల తిరుపతయ్య గౌడ్

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎంతోకాలంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జడ్చర్ల ఎక్సైజ్ సీఐ ఆర్.బాలోజీ ఎట్టకేలకు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. బాధితుల నుండి రూ. 65వేలు లంచంగా తీసుకుంటూ సోమవారం సాయంత్రం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఏసీబీ మహబూబ్ నగర్ రేంజ్ డిఎస్పి శ్రీకృష్ణ గౌడ్, బాధితుడు రేకుల తిరుపతయ్య గౌడ్ కథనం ప్రకారం భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన రేకుల తిరుపతయ్య గౌడ్ తన ఇద్దరు కుమారులైన శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి గౌడ్ లతో కలిసి టి ఎఫ్ టి లైసెన్స్ కోసం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరిండెంట్ కు ఈనెల 17వ తేదీన దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి అనుమతులు ఇవ్వాలని సూచిస్తూ జిల్లా అధికారులు ఎక్సైస్ సీఐ కార్యాలయానికి ఫైల్ ఫార్వర్డ్ చేశారు. ఈ క్రమంలో దరఖాస్తు దారులు జడ్చర్ల ఎక్సైజ్ సీఐ బాలోజీ ని కలవగా టి ఎఫ్ టి లైసెన్స్ లు మంజూరు చేయడానికి వారి నుండి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేశారు. అందుకు ఒప్పుకోవడంతో మండల పరిధిలోని గొల్లపల్లికి ముగ్గురు అభ్యర్థులను పిలిపించి టిఎఫ్టి పరీక్షల నిర్వహించారు. దాంతో ఈ నెల 19న 25 వేల రూపాయలను సీఐ కి ముట్టజెప్పారు. మొత్తం డబ్బులు ఇచ్చాకే లైసెన్స్ లు ఇస్తానని సదరు సిఐ డిమాండ్ చేయగా మరో 65000 ఇవ్వడానికి ఒప్పుకున్నారు. సిఐ వేధింపులు తాల లేక ఈ క్రమంలోనే బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. దీంతో ఏసిపి మహబూబ్నగర్ రైల్వే డిఎస్పి శ్రీకృష్ణ గౌడ్, ఎస్సై జిలాని, పదిమంది బృందంతో జడ్చర్ల ఎక్సైజ్ కార్యాలయంపై దాడి చేసి లంచం తీసుకుంటున్న సీఐ బాలోజీ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదిలా ఉండగా గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బాలస్వామి గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని సీఐపై ఆరోపణలు చేశారు. గతంలో సైతం లక్ష రూపాయలు లంచం ఇవ్వందే తన తమ్ముడికి లైసెన్స్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఇలాంటి సీఐలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - వైద్యాధికారి కృష్ణ కుమార్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ కుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు ఈ క్యాంపులో 42 మందికి తెమడ పరీక్షలు 95 మందికి ఎక్రేలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిగి ఉన్నటువంటి వారు వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే సేపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది సౌజన్య దేవయ్య ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

UNDER the instructions of my client M/s.Shriram Finance Limited Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My clients intends to grant loan to Smt.Y. Jyothi, W/o.Sri. Kurukunda Srinivasulu, Resident of H.No.25-34, Bramhana Veedi, Alam poor, Jogulamba Gadwal Dist, by keeping the below mentioned of property of her as security by way of Registered Mortgage. As such if any one have any claims, char ges, Mortgages, Sale agreements, court attachments, court disputes etc, shall be informed to the address mentioned below in writing with in 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The property is residential house plot bearing No.6, in Sy.No.65/A of Alimpoor, Jogulamba Gadwal Dist. with in Sub Registration office of Alampoor and Dist. Registration office of Mahaboob Nagar and bounded as follows.

East: Plot No.5
West: Maszeed Manyam
North: Alampoor station road
South: Matam Rudramma land
Extent: 466.47 Sq. Yards.

**BYREDDY VENKATA RAMANA REDDY**
Advocate
House No. 44/19/1-E1, Netaji Nagar,
KURNOOL-518004.MOBILE: +91 94400 79646.

## ఎర్రగుట్ట రామాలయ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.... ధ్వజస్తంభం విగ్రహాల ప్రతిష్టాపన....



**నర్వ మేజర్ న్యూస్ :** ఉమ్మడి నర్వ మండలం చిత్తనూర్ గ్రామం ఎర్రగుట్ట రామాలయం వద్ద సోమవారం జరిగిన ధ్వజస్తంభం సీతారాముల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొనడం జరిగింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎర్రగుట్ట రామాలయంలో సీతారాముల విగ్రహాల ప్రతిష్టాపన భారీ ఎత్తున రాతితో చేయబడిన ధ్వజస్తంభాన్ని రెండు క్రేన్ల సహాయంతో వేద పండితులచే ప్రతిష్టాపన చేశారు. ఈ ఉత్సవాలను అయోధ్య బలరాముని ప్రాణ ప్రతిష్ట రోజున జరుపుకోవడం ప్రజలు ఎంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉత్సవాలను తిలకించుటకు నర్వ మండలంలోని కుమార్ లింగంపల్లి, రాంపూర్, లంకాల, ఉండే కోడు, నర్వ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ మహోత్సవ కార్యక్రమలకు మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నిర్వాహకులు రఘునాథ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, కుమార్ లింగంపల్లి సర్పంచ్ అరవింద్ రెడ్డి, జగదభిరాం రెడ్డి వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేస్తా



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేస్తానని నూతనంగా ఎన్నికైన దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తానని నూతనంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికైన ఎస్.వెంకటేష్ తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈయన గతంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు .నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, మరియు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈయన వెంట మండల కో ఆప్షన్ మహమూద్, నాయకులు గూడూరు శేఖర్ తదితరులు ఉన్నారు.

## పేరూర్ లో ఘనంగా రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం... మారుమోగిన రామనామం...భారీగా హాజరైన భక్తులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో ఆలయ ధర్మకర్తలు బాదం ప్రకాష్ కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీ సీతారాముల దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ సీతారాముల అభిషేకం మంటప దేవతల పూజా కార్యక్రమం మూర్తి యంత్ర హోమాలు చేపట్టి 12 :28 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట ,ధ్వజ ప్రతిష్ట కార్యక్రమం జరిపించారు. అనంతరం అశ్వద నారాయణ కళ్యాణం (రావి వేప చెట్టుకు) పెండ్లి చేసి శ్రీ సీతారాముల కళ్యాణం రమణీయంగా చేశారు. తదుపరి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామ ప్రవీదుల గుండా పల్లకి సేవలో ఊరేగించి, భక్తులకు తీర్థ ప్రసాదం అన్న సమర్పణ కార్యక్రమాలు జరిపించారు. ఈ వేడుకను చూసేందుకు గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు మహిళలు, పేరూరు గ్రామంలో జాతరను తలపించే విధంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం అయోధ్యలేని శ్రీ బలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిముందు ఐదు దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి జై శ్రీరామ్ అంటూ శ్రీరామ నామాన్ని ఉచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నరేందర్ గౌడ్ తిరుమలేష్ చంద్రప్రతాపరెడ్డి రాములు జే రమేష్ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం దారులని ఆలయాల వైపే



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచంలో ఉన్న హిందువులందరి కల సకారమయ్యే వేళ ఉత్తరప్రదేశ్లోని అయోధ్య లోనీ రామాలయం లో హిందువులందరూ ఎదురు చూసినటువంటి రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయంలో సోమవారం మండల పరిధిలోని, నాగపూర్, రేవల్లి, గౌరిదేవిపల్లి,తో పాటు అన్ని గ్రామాలలో హిందువులు, రామ భక్తులు, అందరూ వారికి అందుబాటులో ఉన్న ఆలయాలకు వెళ్లి ఎంతో భక్తశ్రద్ధలతో పూజలు, వ్రతాలు నిర్వహించారు. ఆ సమయం లో వారు ఆనంద భక్తి పరవశంతో తమ ఇష్ట దైవం ను భక్తితో కొలిచారు ,ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడయిా.నాగపూర్ గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయం లో గ్రామ సర్పంచ్,జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,కార్తీక్ రెడ్డి, మనోహర్ రెడ్డి,మల్లేష్,పరుషరములు ,బ్రహ్మ చారి మరియు నాగపూర్ జై హనుమాన్ యూత్ అధ్వర్యంలో వైబవంగా పూజ సంబరాలు నిర్వహించారు,గ్రామం లోని ప్రజలు భారీగా తరలివచ్చి పూజ కార్యక్రమం నిర్వహించి,నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు,అనంతరం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి సహకారం తో సత్యశీల రెడ్డి 15000 /- రూపాయలు అన్నదాన కార్యక్రమనికి అందించారు,వాటితో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చే అన్నదాన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం లో మధుకర్ రెడ్డి,గ్రామ మాజీ ఎంపీటీసీ కర్ణకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మాజీ కో ఆఫ్షాన్ మెంబర్ సుల్తాన్ అలీ,కేశవులు, శ్రీశైలం,పాల్గొన్నారు.

## సింగిల్ విండోలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోండి

**పానగల్ (మేజర్ న్యూస్) :** పానగల్ సింగిల్ విండోలో కొత్తగా సభ్యత్వం పొందేందుకు సింగల్ విండో పరిధిలోని గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని విండో ఛైర్మెన్, డిసిసిబి డైరెక్టర్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సింగల్ విండో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 31వ తేదీ లోపు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకుంటే సభ్యుడికి వచ్చే సింగిల్ విండో ఎన్నికల్లో ఓటు హక్కు లభిస్తుందని ఆయన తెలిపారు. సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకునే రైతులు పట్టేదారు పాస్ పుస్తకం, లేటెస్ట్ ఆర్ ఓ ఆర్, ఆధార్ జిరాక్స్, రెండు ఫోటోలు దరఖాస్తుకు జతపరిచి రూ. 350 సభ్యత్వ రుసుము చెల్లించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులను పానగల్ సింగిల్ విండో కార్యాలయంలో అందజేయాలని చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## పానగల్ లో శ్రీరాముడికి ప్రత్యేక పూజలు



**పానగల్ (మేజర్ న్యూస్):** అయోధ్య రామ మందిరంలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని రామాలయ ఆవరణలో శ్రీరాముడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు మహిళలు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, పూజా కార్యక్రమం అనంతరం భజన కార్యక్రమాలను చేపట్టారు, పూజా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చిన భక్తుల కోసం గ్రామ తెలుగు వాడ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, సాయంత్రం గ్రామంలోని పురవీధుల గుండా రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాముడి శోభాయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యువకులు తెలుగు వాడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి భావంలో పల్లెలు ఊరూరా శ్రీరాములోరి శోభయాత్ర

### గ్రామ గ్రామాన ఉచిత అన్నదానాలు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** హిందువుల ఆరాధ్య దైవం శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా అయోధ్యలో జరిగింది.ఈ బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని బిగ్ స్క్రీన్ పై కన్నులారా వీక్షించి పునీతులయ్యారు భక్తజనం. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో స్థానిక ఆలయాలలో శ్రీ సీతారాముల, ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచుకుని గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ అంటూ శోభయాత్ర చేపట్టారు.మండల కేంద్రంలో స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి పల్లకి సేవ ప్రధాన రహదారుల మీదుగా శోభయాత్ర కొనసాగింది.అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బిగ్ స్క్రీన్ పై శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ లో భక్తులు విచించారు.స్వామివారి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నంతసేపు శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ నామస్మరణతో ప్రాంగణమంతా ఆధ్యాత్మికను సంతరించుకుంది . దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభిజిత్ ముహూర్తంలో స్వామివారి ప్రాణ ప్రతిష్ట సమయంలో శ్రీరాములూరి పూజిత అక్షింతలను తలపై చల్లుకున్నారు.భక్తులు అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలో కాషాయ జెండాలను చేతభూని బైక్ ర్యాలీ చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. ఐదు శతాబ్దాల కలను శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట తో నెరవేర్చారని రామభక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అంతా రామమయం శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం - శ్రీరామ నీ మందిరం స్వాభిమాన సంకేతం

### - ఊరురా రాములోరి కళ్యాణం అన్నదానం రామ నామంతో మార్మోగిన గ్రామాలు



మహబూబ్నగర్ సాంస్కృతి కం మేజర్ న్యూస్ :- ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో 500 సంవత్సరాల తర్వాత నిర్మించబడిన శ్రీరామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం కందుల విందుగా నిర్వహించారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సోమవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేరువతో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగింది. రామ మందిర ప్రారంభోత్సవ సందర్భంగా నరేంద్ర మోడీ పిలుపుమేరకు జిల్లా కేంద్రము తాలూకా, మండల కేంద్రాలలో మరియు ఊరు వాడలలో ని రామ మందిరాలలో హోమాలు అన్నదానాలు , దీపారాధనలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొని రామభక్తిని చాటుకున్నారు. రామాలయాలలో మహిళలు, చిన్నారులు భక్తులు శ్రీరాముని భజనలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. జిల్లా కేంద్రము, మండల కేంద్రాలలో శ్రీరాముని భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. భక్తులు భారీగా రామ మందిరానికి చేరుకొని పూజలు నిర్వహించారు. భారీ ఎల్ఈడీలు ఏర్పాటు చేసి రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు పూజా నిర్వహణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు.

## ఘనంగా అల్లంపూర్ లో బాల రాముని సంబరాలు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ కేంద్రంలోని: అల్లంపూర్ మున్సిపాలిటీలోని అక్బర్ పేట కాలనీలో సోమవారం రోజు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం బాల రాముని విగ్ర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఘనంగా సంబరాలను ప్రజలు చేసుకున్నారు. ప్రతి ఇంటింటా ఒక ఆనంద ఉత్సవంతో పండుగను ఎంతో ఘనంగా మహిళలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ పట్టణానికి చెందిన ఆలయ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బ్రహ్మేశ్వర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి దుబ్బ వెంకటేశ్వర్లు అక్బర్ పేట కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మల్లు రవిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన గౌరవనీయులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరేటి రామచంద్రయ్య, మండలం ఓబీసీ అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్, దేవరకొండ కోఆర్డినేటర్ దార భాస్కర్, మండల మైనార్టీ మండల అధ్యక్షుడు అజార్ అలీ మండల జనరల్ సెక్రెటరీ శ్రీహరి బోవళ్ళ రాజశేఖర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 24న విద్యార్థులకు వందేమాతరం టాలెంట్ టెస్ట్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 24వ తేదీ నా పదవ తరగతి విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచి కల్పనా బచ్చిరెడ్డి సోమవారం తెలిపారు. కోయిలకొండ మండలంలో ఉన్న ఏడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రంలో టాలెంట్ టెస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే రోజున విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగావందేమాతరం ఫౌండేషన్ జిల్లా చైర్మన్ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ కల్పన బచ్చి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి విజయభాస్కర్ రెడ్డి ,ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ ,గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ, హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ



**కోయిల్ కొండ మేజర్:** అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం శ్రీరామ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రమైన కోయిలకొండ లో ఉన్న ఆది ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కార్మికులకు, హమాలీ కార్మికులకు దుస్తులను వింజమూరు గ్రామానికి చెందిన దాత కుమ్మరి రాములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి జెడ్పీటిసి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, తాసిల్దార్ భరత్ గౌడ్, ఎస్సై విజయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుమ్మరి రాములు మండలంలో నిరుపేదలను ఆదుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ మురళి, ఆలయ పూజారి రాఘవేంద్రరావు, వింజమూరు సర్పంచ్ నారాయణరెడ్డి, వింజమూరు ఉప సర్పంచ్ భీమయ్య యాదవ్, భీం రెడ్డి, శ్రీధర్ ,వేణు , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫ్రెండ్స్ అధ్వర్యంలో అన్నదానం

దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో సోమవారం హిందు ఫ్రెండ్స్ అధ్వర్యంలో రామ నామస్మరణతో గ్రామ పురా విధుల గుండ ఎంతో భక్తి శ్రద్ధలతో రామభజన చేస్తు రాముల వారికి ప్రత్యేక పూజలతోపాటు పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ అంజనేయ ఆలయం దగ్గర మరియు కనకరయ గుట్ట దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది కార్యక్రమం లో హిందూ ఫ్రెండ్స్ యువకులు చాకలి నర్సింహ, తిరుపతి, పల్లె సత్యం, మిదింటి రాము, రాజురెడ్డి వెంకటేశ్ గౌడ్ మ్యకలి వెంకటయ్య సంతు భగవంతు, లాలప్ప, రాములు ,శివరాజ్, గ్రామపెద్దలు యువకులు తదితులు పాల్గొన్నారు.

# మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం -ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి.

**- మద్యం అమ్మకాలపై సమాచారం ఇస్తే పదివేల నజరానా**



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బెల్ట్ షాపుల నిర్వాహకులు 1వ తేదీ లోపు తమ వద్ద ఉన్న స్టాక్ అంతా క్లియర్ చేసుకోవాలి అని ఫిబ్రవరి ఒకటవ తేదీ తర్వాత నుండి ఎవరైనా దొంగ చాటుగా మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలుఉంటాయని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. జడ్చర్ల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో గంజాయి మరియు బెల్ట్ షాపుల నివారణకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ తర్వాత నుండి గ్రామాలలో దొంగచాటుగా మద్యం విక్రయించే వారి గురించి సమాచారం అందిస్తే, సమాచారాన్ని అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచి, నా వంతుగా 10,000/- నజరానాను అందిస్తానని అన్నారు.గంజాయి దొరికితే సహించేది లేదు విక్రయించే వారిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ సహకారంతో నియోజకవర్గంలో మద్యం అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.చట్టాన్ని అతిక్రమించేవారు ఎంతటి వారైనా ఏ పార్టీ వారైనా తమ పార్టీ వారైనా సహించేది లేదని తెలిపారు.చట్ట వ్యతిరేకులకు నా సహకారం ఉండదని అన్నారు.అందరూ చట్టానికి లోబడి చట్టాన్ని గౌరవిస్తూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జీవించాల్సిందేనని తెలిపారు. ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి నిర్ణయం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని మండల పెద్దలు, ప్రజలు సైతం చర్చించుకుంటున్నారు.ఈ నిర్ణయానికి ప్రజలు ముఖ్యంగా యువత కట్టుబడి ఉంటే వారి సామాజిక ఆర్థిక స్తోమత మరింత మెరుగుపడుతుందని ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు మార్పు కోసం అని చెప్పుకోవచ్చు.

## రాజకీయాలకు వన్నెతెచ్చిన నేత మల్లు రవి



**- కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ రెడ్డి - మల్లురవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన విక్రమ్ రెడ్డి**

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజకీయాలకు వన్నెతెచ్చిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ మల్లురవి అని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లో ని డాక్టర్ మల్లు రవి స్వగృహంలో ప్రత్యేకంగా కలుసుకొని పూల బొకే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ కు మరో కీలక పదవి వరించిందనీ మాజీ ఎంపీ, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషమని అన్నారు. కేబినెట్ హోదాలో ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తారనీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అన్నీతానై సారథ్యం వహించే మల్లు రవికి ఈ పదవి కట్టబెట్టడం ద్వారా ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, కేబినెట్‌కు కీలకమైన విషయాల్లో ఉపయుక్తంగా ఉంటుందనీ విక్రమ్ రెడ్డి తెలిపారు. సమైక్య రాష్ట్రంలోనూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆయనతో ఉన్న సాన్నిహిత్యంతో మల్లురవి ఈ బాధ్యతలు నిర్వర్తించారనీ, ఆ సమయంలో ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, సీఎం సహా రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు, అధికారులకు అవసరమైన పనులు చక్కబెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రానికి అవసరమైన నిధులను తేవడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించారనే పేరు గడించారనీ రేవంత్‌రెడ్డికి ఆయన వెన్నంటి ఉన్న మల్లురవికి ఈ పదవి ద్వారా అరుదైన గౌరవం లభించిందని విక్రమ్ రెడ్డి కొనియాడారు.

## గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

**జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాము నాయక్**



**కోయిలకొండ మేజర్ న్యూస్:** జిల్లాలో ఉన్న గిరిజనుల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా నిరంతరం కృషి చేస్తానని జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాము నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాము నాయక్ కు మండల గిరిజన నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, 1994 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తగా ఉండి పార్టీ కోసం నిరంతరం కృషి చేశానని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి నాపై నమ్మకం ఉంచి జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా స్టేట్ కోచ్ చైర్మన్ బెల్లా నాయక్, జిల్లా అధ్యక్షులు లింగం నాయక ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శివకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మండల గిరిజన నాయకులు శాలులతో ఘనంగా సన్మానించి ఆయనను అభినందించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి రవి మాట్లాడుతూ, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శివకుమార్ రెడ్డికి తెలంగాణలో నామినేటె పోస్టు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, చింతల్ తండా సర్పంచ్ రఘునాథ్, ఎంపీటీసీ మహేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ రామసోషల్స్వామి, గిరిజన నాయకులు విట్టల్ నాయక్, రాము నాయక్, పొట్టి రవి, నందు, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గురువుల ఆశీస్సులు విద్యార్థులకు ఎంతో అవసరం...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉడిత్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 బ్యాచ్ కి సంబంధించి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొని గురువులను పూలమాల శాలువతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయుల ఆశీస్సులు పొందారు గురువులపై గల ప్రేమాభిమానాలను చాటుస్తూ చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలనే దృక్పథంతో పూర్వ విద్యార్థులు వారి వారి సహకారాన్ని వాళ్లకు తోచిన విధంగా అందించడానికి ముందుకు రావడం జరిగిందనీ రాబోయే రోజుల్లో 1991 - 92 బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థులం పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని మా పాఠశాల గురువుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని గురువుల ఆశీస్సులు విద్యార్థులకు ఎంతో అవసరమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రప్ప , శ్రీనివాస రెడ్డి , పూర్వ విద్యార్థులు సుభాష్ రెడ్డి , లింగం గౌడ్ ,శివరాములు, ఆచారి , ప్రకాశ్ , శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో మల్లు రవికి సుస్థిర స్థానం...

**- రాజకీయాలకు వన్నెతెచ్చిన నాయకుడు మల్లు రవి...**

**- బాలానగర్ మండల ఆదివాసి చైర్మన్ భద్రు నాయక్...**

**- మల్లు రవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన భద్రు నాయక్...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ప్రజల గుండెల్లో మల్లు రవికి సుస్థిర స్థానం ఉందని రాజకీయాలకు వన్నెతెచ్చిన వ్యక్తి మల్లు రవి అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా డాక్టర్ మల్లురవి నియామకం ఎంతో సంతోషకరమని బాలానగర్ మండల ఆదివాసి చైర్మెన్ భద్రు నాయక్ అన్నారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ మల్లు రవి స్వగృహంలో భద్రు నాయక్ ప్రత్యేకంగా కలుసుకొని పూల బొకే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రు నాయక్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ కు మరో కీలక పదవి వరించిందనీ మాజీ ఎంపీ, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషమని అన్నారు. రాష్ట్రానికి అవసరమైన నిధులను తేవడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించారనే పేరు గడించారనీ రేవంత్‌రెడ్డికి వెన్నంటి ఉన్న మల్లు రవికి ఈ పదవి ద్వారా అరుదైన గౌరవం లభించిందని భద్రు నాయక్ కొనియాడారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 జనవరి 2024

## తీగలపల్లి గ్రామ శివారులో ఉన్న ఫాక్టరీ తొలగించాలి. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆందోళన.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని తీగలపల్లి గ్రామ శివారులో ఉన్న ఫాక్టరీ తొలగించాలి అని ఆ గ్రామ రైతులు ప్రజలు ఫాక్టరీ ఆవరణలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాక్టరీ నుండి వెలువడే పొగ చుట్టుపక్కల ఉన్న రైతులు ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని గ్రహించిన వారు ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది అని వాపోయారు. ఇకనైనా స్పందించి తమ గోడును విని ఫాక్టరీ తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశన్న గ్రామ రైతులు ప్రజలు ఉన్నారు.

## ఐదు వందల ఏళ్ల భారతీయుల కళ సహకారం... అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట దేశానికే శుభ పరిణామం... రామనామ స్మరణతో మారుమోగిన తాండ్ర గ్రామం... భక్తిశ్రద్ధలతో అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు చేసిన ఆశాదీప్ రెడ్డి దంపతులు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :**ఐదు వందల ఏళ్ల భారతీయుల కళ సహకామయిందని, అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట చేయడం దేశానికే శుభ పరిణామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. సోమవారం అయోధ్య బాల రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో రామనామ స్మరణ తో గ్రామమంతా మార్మోగింది, అభయాంజనేయ స్వామి కి ఆశాదీప్ రెడ్డి ఆయన సతీమణి అభిష్టారెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామంలో నిర్వహించే శోభయాత్ర లో పాల్గొన్నారు, యావత్తు దేశం వేచి చూస్తున్నా సుదీర్ఘ స్వప్నం సహకారమయిందని తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ శ్రీరాముని వేడుకున్నట్టు కాయితి ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, అనంతరం ఆశాదిత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాయితీ ఆశాదీప్ రెడ్డి యువజన నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిష్యత్‌పై లక్ష్యం ఉండాలి ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని లక్నవరం గ్రామంలో ద మిషన్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు ప్రేరణ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ సిఐ ఏడుకొండలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఏడుకొండలు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉత్తమ విద్యా సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించా రు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ద మిషన్ ఆధ్వర్యంలో యువత విద్యార్థుల ఉజ్వల భూషత్ కు బాటలు వేసేలా కృషి చేస్తున్న యువతరాన్ని ఆయన అభినందించారు. ప్రేరణ కార్యక్రమం ద మిషన్ స్టూడెంట్ నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గన్మెన్ ప్రభాకర్, లక్నవరం యువత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఎవలు అభినందనీయం - కలెక్టర్ రవి నాయక్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ డ్రెస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఉత్తమ నిర్వహణతో పాటు, ఉత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను ఐఎస్ఓ 9001- 2015 సర్టిఫికెట్ రావడం పట్ల జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జి. రవి నాయక్ రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ జిల్లా శాఖను అభినందించారు. సోమవారం హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ జిల్లా శాఖ కమిటీ తోపాటు, సభ్యులందరూ కష్టపడి పని చేయడం వల్ల ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందన్నారు. హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సక్రమ నిర్వహణతోపాటు, క్వాలిటీ, సర్టిఫికేషన్, డాక్యుమెంటేషన్, ప్రొసీజర్, పద్ధతుల అమలు అన్ని విషయాలలో ముందున్నందున ఐఎస్ఓ 9001 -2015 సర్టిఫికెట్ కు ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. రక్త దాన శిబిరాల నిర్వహణతో పాటు, సభ్యత్వ నమోదు ,శాంతి వనం, సన్నిధి అనాధాశ్రమాల నిర్వహణ,సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ముందుందని, జనరిక్ మందులను ప్రజలకు చేర్చడం ,అంబులెన్స్ ల సదుపాయం తోపాటు, సామాజిక కార్యక్రమాలను పట్టణస్థాయి నుండి గ్రామాలకు విస్తరించిందన్నారు .కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు లయన్ నటరాజ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి జగపతిరావు, రెడ్ క్రాస్ సభ్యులు భీమ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, డిఆర్ఓ కెవివి రవి కుమార్, జడ్పీ సీఈవో జ్యోతి, డి ఆర్ డి ఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ ఉన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ గోదాంకు విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ గోదాంకు విచ్చేసి, వే బిడ్జ్ ను ప్రారంభించి రైల్వే గోదాములను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, కౌకుంట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, అంజిల్ రెడ్డి, కురవ బాలు, రవీందర్ రెడ్డి, గోదాం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర అధినేత కృష్ణారెడ్డి, రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి - కలెక్టర్ రవి నాయక్





**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సైతం వివిధ రకాల సమస్యల పరిష్కారం నిమిత్తమై ప్రజలు వారి ఫిర్యాదులను సమర్పించినప్పుడు జిల్లా కలెక్టర్ ఆయా జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకుని ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరికొన్ని ఫిర్యాదులకు సంబంధించి మండలాలలోని తహసిల్దార్లు ,ఎంపీడీవోలతో మాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యను వివరిస్తూ ఫిర్యాదుల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా అన్ని స్థాయిలలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అందువల్ల ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,డిఆర్ఓ కే వి వి రవికుమార్, జెడ్పిసిఓ జ్యోతి, డిఆర్డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## తాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ చత్రు నాయక్




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నీ కలిసి పలు సమస్యల పై వినతి పత్రం సమర్పించిన వటవర్లపల్లి సర్పంచ్ చత్రూ నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తాగునీటి తీవ్ర సమస్య. గ్రామ పరిధిలోని పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించడం జరిగిందని తెలిపారు తక్షణమే స్పందించిన కలెక్టర్ గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం బోరు మోటరు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే మరిన్ని నిధులతో పూర్తిస్థాయిలో గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మరో రెండు సోలార్ 5 హెచ్పి మోటర్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అదే విధంగా గ్రామంలో మంచినీటి సమస్యను అధికమించేందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనీ తెలిపారు గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు బ్రిలియంట్ విద్యార్థిని.....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థిని టి, రుత్విక రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయిందని బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపల్ రేణుధర్ సోమవారం తెలిపారు. ఈనెల 24 నుంచి నిజామాబాదులో జరిగే రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఫుట్ బాల్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి నుంచి ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు, ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు, పాఠశాల చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థినిని ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీరామ చంద్రుడు ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడు

## పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సీతారాముల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆహ్వానం మేరకు అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ కాలనీలో, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో రామారావు నగర్ కాలనీలోని ప్రసన్నంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూసాపేట డివిజన్ లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు అందరివాడు అందుకే తరతరాలుగా ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే శ్రీరామ చరితం చెబుతుందన్నారు. ఆయన సూచించిన మార్గం నేడు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. శ్రీరాముని కృపెప కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రజలందరిపైన ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పురేందర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృపెష్ణ రాజ్ పుత్, మూసాపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లేష్ యాదవ్, బాల రాజు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

## -ప్రముఖ వైద్యులు సి ఎల్ వెంకట్రావు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు సిఎల్ వెంకట్రావు అన్నారు. సోమాజిగూడలోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్కవిస్ పేరుతో తీసుకొచ్చిన నీటిని నగరానికి చెందిన రవి ప్రకాష్ తో కలిసి మార్కెట్లకు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను అత్యధిక శాతం నీటి కారణంగానే ఏర్పడుతున్నాయని అన్నారు. ఎముకలలో పట్టుతం తగ్గిపోవడం, జీర్ణ సమస్యలు, మహిళలలో సంతానలేని సమస్యలు వంటి ఎన్నో రకాల అనారోగ్యాలకు నీరే కారణం అవుతున్నాయని అన్నారు. ఆర్ ఓ వాటర్ మరింత ప్రమాదకరమని అన్నారు. గతంలో పెద్ద ప్రమాదాలు అయితే తప్ప ఎముకలు విరిగేవి కావని ప్రస్తుతం చిన్నపాటి ప్రమాదాలకే ఎముకలు గుల్ల అవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోషకాలతో కూడిన ఆల్కలైన్ వాటర్ ను సేవించడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని అన్నారు. అవకాశమున్న ప్రతివారు ఆల్కలై వాటర్ ని సేవించాలని సూచించారు.

# కర సేవకుల పోరాట ఫలితంగానే శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ

## గవర్నర్ బండారు దత్తాత్రేయ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కర సేవకుల పోరాట ఫలమే అయోధ్య రామ జన్మభూమి మందిర నిర్మాణం అని గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు అన్నారు. అయోధ్యలో శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయం విజయ శ్రీ భవన్ దగ్గర వైభవంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు రాములవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములవారి ఆశీస్సులతో దేశంలో రామరాజ్యం స్థాపన జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్య రామ జన్మభూమి కోసం పోరాడిన విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు అశోక్ సింగల్ గారు ధన్యులని కొనియాడారు. సింగల్ గారు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ గారికి పోలీసులు గౌరవ వందనం అందజేశారు. తదనంతరం ఎల్ఈడి ద్వారా అయోధ్య నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా టీవీలు వీక్షిస్తూ తలపై అక్షింతలు వేసుకొని స్వామివారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంతో పాటు పరిసర ప్రదేశాలన్నింటిని అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాషాయ జెండాలు తోరణాలతో ప్రత్యేక శోభను సంతరించారు. కార్యక్రమం నిర్వహిస్తున్నంత సేపు జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. భక్తిశ్రద్ధలతో శ్రీరామ జపం చేస్తూ భజనలు పూర్తి చేశారు. అనంతరం మిఠాయిలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి శ్రీ సత్యం జీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి పండరినాథ్, నాయకులు జగదీశ్వర్, పగుడాకుల బాలస్వామి, శివరాములు, వాణి సక్కుబాయి, వీరేష్, జీవన్, తిరుపతి, శ్రీనివాసు లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ ఆలయాలలో పోటెత్తిన భక్తజనం

## వీధి వాడలలో రామనామ స్మరణంతో భక్తుల కోలాహలం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో శ్రీరామ వీరాంజనేయ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి కాలనీలో భక్తులు రామనామస్మరణంతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమా లను చేపట్టారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య శ్రీ రామ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయానికి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించు కున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# ఆప్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీరాంలాల ప్రాణ ప్రతిష్ట మహొూత్సవ వేడుకలు

● బిజెపి రాజకీయ మహోత్సవంగా మార్చడం గర్హనీయం ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అయోధ్యలో రామమందిరం శ్రీ రామ్ లాల ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సీతరమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, రామ్ ధున్, మహా హారతి, మహాప్రసాద్ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, మంజుశ్రీ దంపతులు సీతరమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించగా, ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జిల్లోజు హేమ. నర్సింగ్ యమునా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ....బీజేపీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రామమందిరాన్ని, మతాన్ని ఉపయోగించుకుంటోందని, శ్రీ రామ్ లాల ప్రాణప్రతిష్ట ను అతిపెద్ద ఓటరు చేరువ కార్యక్రమంగా బీజేపీ మార్చివేసిందని విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో అల్లాడుతున్న పేద ప్రజల ఆకలి తీర్చకుండా కేవలం 2024 లోక్సభ ఎన్నికల ఓట్ల కోసం, అధికారం కోసం మత రాజకీయాలు చేస్తూ బీజేపీ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. దేశంలో ప్రతి ఒక్కరూ, వారి మతం లేదా కులంతో సంబంధం లేకుండా గౌరవం పొందాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా జీవించాలని కోరుతూ అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించిన సందర్భంగా హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, రామ్ ధున్, మహా హారతి, మహాప్రసాద్ కార్యక్రమాలు చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆప్ శ్రేణులకు పిలుపునిచ్చారని, ఓట్ల కోసం, విభజన రాజకీయాలు చేయడం కోసం కాదని, రామరాజ్యం నుండి ప్రేరణ పొంది ఆమ్ ఆద్మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, టి. రాకేష్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని

# లైవ్ స్క్రీన్ ప్రోగ్రాంలో వీక్షించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: అయోధ్యలోని శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ లోని ఇంద్రప్రస్థ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి శ్రీ సీతారాముల అభిషేకం నిర్వహించడం జరిగింది, అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ స్క్రీన్ ప్రోగ్రాం భక్తులతో కలిసి వీక్షించారు జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర సెక్రెటరీ ప్రకాష్ రెడ్డి, రేణుక ముదిరాజ్, రమాదేవి,అమర్నాథ్ రెడ్డి,శీను, గిరిధర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి , నరహరి, జనార్దన్ రెడ్డి, కొండల్ రెడ్డి, విజయ రెడ్డి, భక్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### అయోధ్య రామ మందిర నిర్మాణంలో కరసేవకుల పాత్ర కీలకం
### కర సేవకులను సన్మానించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అయోధ్య భవ్య రామ మందిర నిర్మాణంలో కర సేవకుల పాత్ర కీలకమైనదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గత 30 సంవత్సరాల క్రితం అయోధ్య కరసేవకు వెళ్ళిన రాజాపూర్ మండల కేంద్రానికి మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, వనపర్తి కృష్ణయ్యలను రంగారెడ్డి గూడ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య నగరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట ప్రతి హిందువు గర్వించదగ్గ విషయమని అన్నారు.అక్కడే నిర్వహించిన భజన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు, మహిళలు, జనమండలి సభ్యులు పాల్గొన్నారు.

### రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** అయోధ్య బలరామ విగ్రహా ప్రాణ ప్రతిష్టలో భాగంగా స్థానిక రామమందిరం లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారయణ పెట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పేటనీయోజిక వర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నరు కార్యక్రమంలో సింగిల్ విండో.అధ్యక్షుడు ఇదప్ప .ఆర్ ఎంపి డాక్టర్స్ యూనియన్ నాయకులు తమ్మలి వెంకట్రాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ,జిల్ల ఎస్టి సెల్ అధ్యక్షుడు శరణ్ నాయక్ ,జిల్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఖాజా ,మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి యువ నాయకుడు బాసుదే లక్ష్మణ్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

### కౌకుంట్లలో బాల రాముని సంబరాలు
#### వివిధ గ్రామాలలో చిన్నారులచే రామాయణం నాటక ప్రదర్శనలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం మరియు బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఘనంగా సంబరాలు చేసుకున్నారు. రాము లక్ష్మణ్ స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులు వేషధారణతో రామాయణం నాటక ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల గ్రామ పెద్దలు యువకులు, భజన మండలి సభ్యులు పిల్లలు తదితరులు.

### శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామికి మొక్కులు తీర్చుకున్న కుమ్మరి రాంబాబు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గోపన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలల్లో జి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు కురుమూర్తి స్వామి కి మెట్టు మెట్టు కి కొబ్బరికాయలు కొట్టి ఆయన ముక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వరుణ్ రెడ్డి, కోట్ల భగవంతు రెడ్డి, కుమ్మరి బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే పురోగతి

- అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- అవినీతికి తావు లేకుండా చూడాలి
- అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవు
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే అభివృద్ధి పనులు పురోగతి సాధించడం జరుగుతుందని, అధికారులు అభివృద్ధి పనుల్లో అలసత్వం ,నిర్లక్ష్య వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లింగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. అన్ని బలాలకంటే ప్రజా బలం గొప్పదని కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లింగాల మండలంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అవినీతి అక్రమాల తుది నివేదిక తన అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు చేయకుండానే రికార్డులను సృష్టించి బిల్లులు స్వాహా చేసిన వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో విద్యుత్ సప్లై లో అంతరాయం జరిగితే ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు స్పందించాలని, గతంలో మాదిరిగా ఫోన్ స్విచ్ ఆఫ్ లు చేసుకొని నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరుల పారుతున్న రాబడి మీద ఉన్న ధ్యాస ప్రజల ఆరోగ్యం అభివృద్ధిపై ఉండేది కాదని విమర్శించారు.బెల్ట్ షాపులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం నిషేధిత నాటుసారా కు ఉపయోగించే నల్ల బెల్లం క్రయవిక్రయాలపై ఉక్కు పాదం మోపి నిరోధించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు అధికంగా నివసించే లింగాల మండలంలో సంకరజాతి పశువులను వృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తూర్పు పొడజాతి పశువు పెరుగుదల వల్ల మేలు చేకూరుతుందన్నారు. అవినీతికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అంకితభావంతో సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. సర్పంచులకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడం చేత ఎమ్మెల్యే వారిని సన్మానించారు.అధికార దర్పానికి తావు లేకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసేవారిని ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, సింగిల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ,ఈఈ హేమలత, ఎంపీడీవో గీతాంజలి, తాసిల్దార్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రాముడు అందరికీ ఆదర్శం - మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత గంజ్ లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం, పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయాల అభివృద్ధికి, బ్రాహ్మణుల సంక్షేమం కోసం తన హయం లో అధికంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. రాముడు మన అందరికి ఆదర్శమని, ఆయన విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యమని చెప్పారు. నిర్వహకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కి అయోధ్య దేవాలయ నమూనాను అందజేశారు. అనంతరం మొనప్పగుట్ట, పాన్ చౌరస్తా, టీడీ గుట్ట, గౌలి వీధి, కాశికపూడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముడి పూజ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులతో కొద్దీ సేపు మాట్లాడారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కే.సి. నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్స్ రామ్ లక్ష్మణ్, రవికిషన్, అనంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్, సీనియర్ లీడర్స్ శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామనామంతో మారుమోగిన గ్రామాలు

- ఖానాపూర్ గ్రామంలో నీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో పెద్ద స్క్రీన్ ఏర్పాటుచేసి తిలకించిన గ్రామస్తులు
- 1990 92 లో అయోధ్య వెళ్లిన కరసేవకులతో ప్రత్యేక పూజలు
- శ్రీరాములవారి నూతన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** అయోధ్యలోని రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో తిలకించారు ప్రతి గ్రామము శ్రీరామనామ స్మరణతో మారుమోగిపోయింది రాముడు నడయాడిన అయోధ్యలో రామాలయం నిర్మాణం చేయాలని వేలాదిగా తరలి వెళ్ళిన కరసేవకుల్లో మేము సైతం ఉండడంతో ముప్పై ఏండ్లకు ఆయోధ్యలో శ్రీరాముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట జరగడంతో మాజీవితం ధన్యమైందని 1990, 1992లో అయోధ్య వెళ్ళిన కరసేవకులు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని ఖానాపూర్లోని వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో సోమవారం అయోధ్య రామయ్య విగ్రహా ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలతో కలిసి కరసేవకులు వీక్షించారు. ఈసందర్భంగా కరసేవకుల్లో ఒక్కరైన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నెడనూరి దిలీపాచారి మాట్లాడుతూ రాముడి జన్మభూమి అయోధ్యలో ఐదు వందల సంవత్సరాల క్రితం అక్కడ ఉన్న గుడిని ధ్వంసం చేసి మసీదును మొగలు సామ్రాజ్య స్థాపకుడు బాబార్ కట్టాడని అన్నారు. అప్పటి నుంచి సీతారాముడు నడయాడిన అయోధ్యలో గుడి పునర్ నిర్మాణం చేయాలని ఎందరో మహానుభావులు పోరాటం చేశారన్నారు. ఈజన్మలో అయోధ్యలో గుడి నిర్మాణం జరగడాని చూస్తామా లేదోనన్న సందేహం ఉండేదని, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో ఆకల నెరవేరడం పూర్వజన్మ సుకృతంగా భావిసు న్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఆయోధ్య రామాలయ నిర్మాణంలో తనవంతుగా ఆర్థిక సాయం అందజేసి భాగస్వామ్యం దక్కడం మహా భాగ్యం గా ఉందన్నారు. ఆయోధ్యలో బాలరామచంద్రుని విగ్రహా ప్రాణప్రతిష్టను లైవ్లో గ్రామ ప్రజలతో వీక్షించి అర్తింతలను తలపై వేసుకోని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామస్తులంతా కలిసి ఆయోధ్య వెళ్ళి వచ్చిన కరసేవకులు దిలీపాచారి, తిరుపతయ్య, మోహన్ రెడ్డి, బాలస్వామి. కృష్ణయ్య, సుధాకర్, రవీందర్ రెడ్డి, కౌకుంట్ల సుధాకర్, రఘుమారెడ్డి, కృష్ణయ్య గౌడ్, అంజనేయులు, రంజిత్ రెడ్డి, జాకీర్హొస్సేన్, అనుపటి కృష్ణయ్య, విష్ణుమూర్తి, నాగరాజు, జయరాములులను పూలమాలలు, శాలువాలతో మనంగా సన్మానించారు అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఉచిత అన్నదానం చేపట్టారు. అలాగే బిజినేపల్లి, పాలెం, గంగారం, వట్టెం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి లైవ్ లో వీక్షించారు.

## శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట అందరికీ ఆనందమే
### - జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి. రాజేష్ బాబు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** మానవాళి మనుగడకు ఆధారం గా భావించే దేవుడు శ్రీ రాముడు అలాంటి ఆయన విగ్రహం ప్రతిష్టించడం ఈ రోజు అందరూ ఆనందంగా, గర్వంగా నిర్వహించు కోవడం సంతోషంగా వుందని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి . రాజేష్ బాబు అన్నారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా న్యాయవాదులు తాముచేసిన కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా న్యాయవాదులు తమ అనుభవాలను పంచుకోవడం బాగుంది అయితే ఇంతటి కార్యంలో మన బార్ నుండి సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారని అప్పటి రోజుల్లో మేము చదువు కుంటున్న రోజులు అని చాలా వ్యక్తుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట జరగడం ప్రతి ఒక్కరికీ చాలా ప్రత్యేకమైన రోజుగా భావిస్తున్నారు. అనంతరం బార్ కౌన్సిల్ మెంబర్ కే. హనుమంత రెడ్డి మాట్లాడుతూ నేడు శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా నాకు చాలా ఆనందంగా ఉంది. కర సేవకుడిగా రామమందిర నిర్మాణంలో జైలుకెళ్లి వచ్చిన అనుభవాలు కూడా మాకు సంతోషకరంగానే ఉన్నాయి అప్పుడు పడ్డ బాధలు ఇప్పుడు రాముని ప్రతిష్టతో మేము పడిన కష్టాన్ని ఒక్కసారిగా మర్చిపోయాము. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ కోసం మేము జైలుకు వెళ్లిన విషయాలు గుర్తు చేసుకుంటే చాలా గర్వంగా ఉందని అన్నారు భారతదేశమే కాకుండా ప్రపంచ మానవాళి ఒక్కసారిగా గర్వపడేలా ఈ విగ్రహ ప్రతిష్టలు నిర్వహించడం అందరికీ ఆనందంగా ఉంది అని అన్నారు.